




భూ సమస్యలకు పరిష్కారం : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తెలిపారు మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచిం చారు. సాధ్యమైనంత వరకు రెవెన్యూ సమ స్యలను అక్కడికక్కడే పరిష్కరిం చాలన్నారు. తహాశీల్దార్ అబ్దుల్ అమీర్ దేవాదాయ శాఖ ఇఒ పావని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శేషుబాబు ఆర్ఐ ప్రసాదు గ్రామ సర్పంచ్ డేగ వెంకటేశ్వర్లు తదిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో సబ్ కలెక్టర్ శ్రీ పూజిత

‘సింహపురి’పై నిర్లక్ష్యపు నీడ..!

సింహపురి పాలకుల నిర్లక్ష్యానికి గురవుతోంది. జిల్లాలో విస్తారంగా వనరులున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడం లేదు.. ఒకప్పుడు రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోన్న జిల్లాల జాబితాలో ఉన్న నెల్లూరు ఇప్పుడు బాగా వెనుకబడిపోతోంది..163 కిలో మీటర్లు సముద్రతీరం.. విశాలమైన భూమి...పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు...నిమ్మ, మైకా, సిలికా, ఇసుక, తెల్లరాయి.. అరటి, రొయ్యలు, చేపలు, పొగాకు సాగు.. ఇంత ఉన్నప్పటికీ జిల్లాల్లో ఒక్క భారీ పరిశ్రమ లేదు. తీసుకురావడానికి ప్రజా ప్రతినిధుల ప్రయత్నాలు నామమాత్రమే.. ఇది ఇలానే కొనసాగితే భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. గతంలో ఏన్నో ప్రయోగాలు చేసినా అవి విఫలమైయ్యాయి. నేడు, రేపు జిల్లా కలెక్టర్లు సమావేశాలు విజయవాడలో నిర్వహిస్తున్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ఏం చేయాలనే విషయమై కలెక్టర్ ఒ. ఆనంద్ ప్రణాళికతో వెళ్లినట్లు తెలిసింది. ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యం వీడకపోతే సింహపురి భాగా వెనుకబడే పరిస్థితులు కనిపిస్తున్నాయి..

- ఒక్కభారీ పరిశ్రమ లేదు..
- మాట్లాడే ప్రజాప్రతినిధి లేరు..
- వసరులున్నా.. ప్రజలకు ఇబ్బందులే..
- భావితరాల భవిష్యత్ ప్రశ్నార్థకం
- నేడు, రేపు కలెక్టర్ల సమావేశాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సింహపురి ఒకప్పుడు ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకుంది. 13 వేల స్కొయర్ కిలో మీటర్ల విస్తీరణంలో శ్రీహరికోట షార్, కృష్ణాపట్నం పోర్టు, నేలపట్టు, మేనకూరు సెజ్, మాంబట్టు సెజ్, చింతవరం సెజ్, కిసాన్‌సెజ్, శ్రీసిటి, కోవూరు షుగర్‌ఫ్యాక్టరీ, స్పిన్నింగ్ మిల్లు, ఇలా ఏన్నో ప్రత్యేకలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో జిల్లా విడిపోయిన విషయం తెలిసింది. ప్రస్తుతం 10,439 స్కొయర్ కిలో మీటర్లు విస్తీరణంలో 163 కిలో మీటర్లు సముద్రతీరం, 24.69 లక్షల జనాభా , 720 గ్రామ పంచాయతీతో ఉంది. ప్రజలు ప్రధానంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. సోమశిల, కండలేరు ప్రధాన ప్రాజెక్టులు ఉన్నాయి. అప్పుడప్పుడు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా వ్యాపితగా 1955 ఆవాస ప్రాంతాలున్నాయి. ఇటీవల విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ పెట్టడం, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ కోసం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి , పట్టణాలకు వలసవచ్చి చదివిస్తున్నారు. ఇంజినీర్, డాక్టర్ వంటి ఉన్నత చదువులు చదువుకుంటున్నారు. ఇంజనీర్ చదువుకున్న విద్యార్థులు విదేశాలకు వెళ్తున్నారు. బెంగుళూరు, చెన్నెయ్, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి సాఫ్ట్ వేర్ ఉద్యోగులు చేస్తున్నారు. డిగ్రీలు, ఇంటర్ చదువుకున్న యువత జిల్లాలో పనులు లేక ఆకతాయిలుగా మద్యానికి, చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు. పరిశ్రమలు లేక పోవడంతో ఉపాధి అవకాశాలు ఎక్కడా కనిపించడం లేదు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ గురించి రోదిస్తున్నారు. జిల్లా విడిపోయిన తరువాత షార్, శ్రీసిటి, మేనకూరు సెజ్, చింతవరం సెజ్, వెంకటగిరి, గూడూరు నిమ్మ పరిశ్రమ, తిరుపతి జిల్లాకు వెళ్లిపోయింది. కొత్తగా ఏర్పడ్డ జిల్లాలో వనరులున్నా ,అభివృద్ధి ముందుకు సాగడం లేదు.



రేగడ చెలక వద్దనున్న కిసాన్‌సెజ్

ఒక్క బారీ పరిశ్రమ లేదు.. అడిగే ప్రజా ప్రతినిధి లేరు..!

న్నటి వరకు ఆసియాలోనే అతిపెద్ద కృష్ణాపట్నం పోర్టును చూసి జిల్లా ప్రజలు గర్వంతో పొంగిపోయారు. వేలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కాయి. అదాని రావడం, కంటైనర్ టెర్మినల్ తరలిపోవడంతో 10 వేల మంది ఉద్యోగం, ఉపాధి కోల్పోయారు. ఒక్క బెర్త్ కావడం లేదు. కృష్ణాపట్నం పోర్టుకు భవిష్యత్ ఉందా లేదా అనుమానమే. ఇంతా జరుగుతున్నా ప్రభుత్వ జోక్యం చేసుకోవడం లేదు. ఉద్యోగాలు, ఉపాధి పేరు చెప్పి గతంలో జిల్లాలో సుమారు 70 వేల ఎకరాలు పేదలు, ప్రభుత్వ, భూములు పారిశ్రామికవేత్తలు తీసుకున్నారు. పరిశ్రమలు పెట్టలేదు. భూములు మాత్రం తీసుకున్నారు. ఇప్పట్లో పరిశ్రమలు, కొత్తగా ఉద్యోగాలు వస్తాయనే నమ్మకం లేదు. 30 ఏళ్ల కిందట కిసాన్ సెజ్ కోసం భూములు తీసుకున్నా ఇప్పటి వరకు అక్కడ పరిశ్రమలు ఏర్పాటు కాలేదు. మిదానీ అల్యూ మినియం ఫ్యాక్టరీ వస్తుందని భూ సేకరణ పూర్తి చేశారు. మాటలు చెబుతున్నారు. కావలి ప్రాంతంలో బిపిసిఎల్ ప్రాజెక్టు వస్తుందని, 40 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని నాయకులు చెబుతున్నారు. అది వస్తుందో రాదో అనుమానమే.. విమానాశ్రయం ఇదిగో, అదిగో అంటూ కాలం గడుపుతున్నారు. రామయాపట్నం పోర్టు ఒక్కటి మాత్రమే కనిపిస్తోంది. దీనిని త్వరగా పూర్తి చేస్తే జిల్లాకు ప్రయోజనం కలుగుతుంది. వేలాది మంది నిరుద్యోగ యువత ఉపాధి, ఉద్యోగాలు కోసం ఎదురు చూస్తున్నారు. వ్యవసాయం, ఆక్వా రంగంపై ప్రత్యేక దృష్టిపెట్టడంతోపాటు, రైతులను పోత్సహించాల్సి ఉంది. పరిశ్రమలు ఏర్పాటు జరిగితేనే నెల్లూరుకు భవిష్యత్ లేదంటే ఇబ్బందులు తప్పేలా లేదు. టిడిపికి ఇద్దరు ఎంపి, 8 మంది ఎంఎల్ఎలను ఇచ్చినా జిల్లా అభివృద్ధి , పరిశ్రమ ఏర్పాటు విషయంలో నోరు మెదపడం లేదనే విమర్శలు ఎదుర్కొంటున్నారు.

నేడు, రేపు కలెక్టర్ల సమావేశం


రాష్ట్ర ప్రభుత్వం నేడు,రేపు జిల్లా కలెక్టర్ల సమావేశాలను విజయవాడలో నిర్వహిస్తుంది. కలెక్టర్ ఒ. ఆనంద్ విజయవాడ వెళ్లారు. జిల్లాలో ఉన్న వసరులు, అభివృద్ధి, సంక్షేమం, పరిశ్రమలు వివిధ అంశాలతోపాటు, జిల్లాలో ఏం చేయాలనే విషయాలపై మాట్లాడే అవకాశం ఉంది. జిల్లాకు సంబంధించి విజన్‌ను సిఎం దృష్టిలో పెట్టనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలోనూ కలెక్టర్లు సమావేశాలు ఏర్పాటు చేసి, విజన్ తయారు చేశారు. అందులో 50 శాతం కూడా కార్యరూపం దాల్చలేదు. గత ప్రభుత్వం ఒక్క కలెక్టర్ల సమావేశం నిర్వహించలేదు. ఇప్పటికైనా సింహపురి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సాగునీటి ఎన్నికల సమరం..!

నేడు నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సాగునీటి సంఘాల ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సాగునీటి సంఘాలకు నాలుగో సారి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఉండడంతో జిల్లాలోని అన్ని వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను దక్కించుకోడానికి అధికార టిడిపి నేతలు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే రైతులు, నాయకులతో ఆయా నియోకవర్గాల ఎంఎల్ఎలు చర్చించి , ఎవరిని అభ్యర్థిగా పెట్టాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సాగునీటి సంఘాల ఎన్నికల్లో అధికారపార్టీ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించేలా కనిపిస్తోంది.



సోమశిల ప్రాజెక్టు (ఫైల్)

అధికారపార్టీకి అనుకూలంగా ఉంటే తమకు ప్రయోజనం కలుతుందని భావించిన నేతలు ఆపార్టీ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలిసింది. జిల్లాలోని ఇరిగేషన్ శాఖ పరిధిలో సోమశిల ప్రాజెక్టు.. తెలుగు గంగ ప్రాజెక్టులకు సంబంధించిన 6 ప్రాజెక్టు కమిటీలకు.. 13 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు నిర్వహిం చేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైయింది. వీటితోపాటు 490 వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు..3698 టెడిటోరియల్ కాన్సెన్సీ (టీసీ) లకు ఎన్నికల జరగాల్సి ఉంది. ఈ ఎన్నికలు ఇప్పటికి మూడుసార్లు వాయిదా పడగా తాజాగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. ఇందులో భాగంగా తాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించిన షెడ్యూ ల్‌ను నేటి ఉదయం విడుదల చేయనుంది. 14న టెడిటోరియల్ కాన్సెన్సీ (టీసీ) సభ్యులు ఎన్నికతో పాటు వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎన్నిక జరుగుతుంది. ఈ నెల 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లావ్యాప్తంగా మూడు లక్షల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కు విని యోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణకు 9114 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు.



పారిశుధ్య పనులు పరిశీలన

నెల్లూరు : 13 వ డివిజన్ లోని గ్యాస్ గోడౌన్, గౌడ్ హాస్టల్ సెంటర్ పరిధిలోని ప్రాంతాలలో మేయర్ స్రవంతిజయవర్ధన్ స్థానిక 13వ డివిజన్ కార్పొరేటర్ నాగార్జునతో కలిసి పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ 13వ డివిజన్ లో పారిశుధ్య మరియు అభివద్ధి పనులను పరిశీలిం చేందుకు రావడం జరిగిందని, వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, డివిజన్లలో కూడా ఎక్కడా పారిశుధ్యం లోపం లేకుండా నిర్వహిం చాలన్నారు. కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున మాట్లాడారు. స్థానిక నాయకులు శేషయ్య, శంకర్ రెడ్డి, ఊటుకూరు చైతన్య, నిలిమ్ కుమార్, కష్ణ, ప్రతాప్ ఉన్నారు.

బీద మస్తాన్‌రావు నామినేషన్

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :సీనియర్ రాజకీయ నాయకులు టిడిపి నుంచి రాజ్యసభ సభ్యులుగా బీద మస్తాన్ రావు, అసెంబ్లీలో మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. రెండో సారి ఆయన రాజ్యసభకు అవకాశం వచ్చింది. బిజెపి తరుపున ఆర్.కష్ణయ్య, టిడిపి నుంచి సానా సతీష్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎంఎల్ఎలు కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, ఇంటూరి నాగేశ్వరరావు, బొమ్మి సురేంద్ర పాల్గొన్నారు. బీద మస్తాన్‌రావును అభినందించారు.

సిఎంతో ‘బీద’ భేటి

అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మాజీ శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర ,మంతెన సత్యనారాయణ రాజు కలిశారు. వివిధ విషయాలు చర్చించారు.

ఇరిగేషన్ మంత్రితో ‘సోమిరెడ్డి’ భేటి

అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడితో భేటీ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బేటి అయ్యారు. నియోజకవర్గంలోని సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునికీకరణ, దేగపూడి – బండేపల్లి కాలువ, కనుపూరు కెనాల్ పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన చేపట్టాని మంత్రిని కోరారు. టిడిపి సీనియర్ నాయకులు బొమ్మి సురేంద్ర ఉన్నారు..



నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీద

కందుకూరు : రాజ్యసభ స్థానాలకు కూటమి అభ్యర్థులు అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం నామినేషన్లు వేశారు. కూటమి అభ్యర్థులు బీద మస్తాన్‌రావు, సానా సతీశ్, ఆర్. కష్ణయ్య నామినేషన్ల మంత్రులతో కలిసి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

‘ఆధార్’ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆదార్ కేంద్రాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని విద్యార్థులకు ఆధార్ కార్డుల్లో మార్పులు.. చేర్పులు చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 6న ప్రారంభమైన ఈ ఆఫర్ ఆధార్ కేంద్రంలో ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతుందని డిజిటల్ అసిస్టెంట్ హరినాథ్ తెలిపారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :టిడిపి సభ్యత్వానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం తోటపల్లిగూడూరు మండలం కోవెరపాలెం పంచాయతీలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షులు తలమంచి నాగేశ్వరావు, కార్యదర్శి ముత్యాలు గణేష్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు పాల్గొన్నారు.కార్యకర్తలు, నేతలుపాల్గొన్నారు.

పొగమంచుతో ఇక్కట్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రతి సంవత్సరం భోగి పండుగ రోజు పొగమంచు దట్టం గా అలుముకోవడం సహజం. అయితే గతంలో ఎన్న డూ లేని విదంగా ఈ ఈ ఏడాది భోగి పర్వదినానికి నెల ముం దే పొగ మంచు దట్టంగా అలుముకోవడం గమనార్హం. ఈ సన్నివేశం తోటపల్లిగూడూరు మండలంలో చోటుచే సుకుంది. మంగళవారం దట్టమైన పొగ మంచు ఆవహించింది. ఈ దశ్యాల ను మండల ప్రజలు ఆస్వాదించా రు. వేకువ జామున నిద్రలేచిన ప్రజలను పొగమంచు దశ్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కళ్ళ ముందు ఏ ముందో తెలియని విధంగా మంచు దుప్పటి పరుచు కో వడం గమనార్హం. ఈ పరిస్థితి వాహనాల రాకపోకలకు ఒకింత అసౌకర్యానికి కలిగించింది. ఈ నేపథ్యంలో మం చు వి డిపోయే వరకు డ్రైవర్లు వాహనాలను నిలిపి వే శారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని వినతి

ప్రజాశక్తి-నెల్లూరు :తాటిపర్తి రోడ్డు పనులు ప్రారంభించి వదిలేశారని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలు పడిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించాలని సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి ఎస్ఈ గంగా ధరంను వినతిపత్రం అందజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పి. జనార్ధన్ మాట్లాడారు. ఈ రహదారిలో ప్రయాణం చేస్తూ ప్రజలు ప్రమాదాలకు గురవుతు న్నారన్నారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాల న్నారు. సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీనాయకులు పాదర్థి. నారాయణ, జువ్వల రమణయ్య, ఫాదర్తి వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంలో భాగంగా రూరల్ నియోజకవర్గం లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ సెక్షన్ లో జెవిఆర్ కాలనీ నందు లో వోల్టేజ్ ఉన్న కారణంగా 100కె.వి. ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఏ. అశోక్ తెలిపారు. ఐ.ఈ.సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మీ నారాయణ వారి సిబ్బందితో దగ్గరుండి పనులను చేపించడం జరిగింది.సుమారు రూ.6 లక్షలతో సంస్థ ఈ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

నెల్లూరు :నగరంలోని వివిధ ప్రాంతాలలో రోడ్లపై వ్యర్థాలను వేస్తూ అపరిశుభ్రం చేస్తున్న వ్యాపారులను గుర్తించి జరిమానాలు విధిస్తున్నామని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక అపోలో హాస్పిటల్ జంక్షన్, ముత్తుకూరు రోడ్డు ప్రాంతాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ముత్తుకూరు రోడ్డులో వివిధ కూరగాయల దుకాణాల వద్ద టమాటాలు, ఇతర పాడైపోయిన వ్యర్థాలను రోడ్లపై వేసి ఉండటాన్ని గమనించిన డాక్టర్ వ్యాపారులకు జరిమానా విధించారు.

సిపిఎం నాయకులు శ్యామ్యూల్ మృతి

నివాళి అర్పించిన సిపిఎం జిల్లా నాయకులు

ప్రజాశక్తి కొడవలూరు :కొడవలూరు సిపిఎంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న బట్టేపాటి. శ్యామ్యూల్ (68) మంగళవారం ఉదయం 11 గంటలకు మృతి చెందాడు. ఆయనకు భార్య ప్రసన్నమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన తన 30వ ఏట సిపిఎంలో చేరారు. తుది శ్వాస విడిచే వరకూ పార్టీకి సేవలందించారు. సిపిఎం శాఖ కార్యదర్శిగా, వ్యవసాయ కార్మిక సంఘంలో అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఇలా పలు విధాలుగా ఆయన పార్టీకి సేవలందించారు. రెండుసార్లు నార్త్ రాజుపాలెం గ్రామ పంచాయతీ వైస్ సర్పంచ్‌గా పనిచేసే గ్రామాభివృద్ధికి కృషి చేశారు. ఆయన మృతితో కుటుంబంలో విషాదం నెలకొంది. గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా నాయకులు గ్రామానికి వెళ్లి బట్టేపాటి శ్యామ్యూల్ భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. శ్యామ్యూల్‌కు జోహార్లు తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శామ్యూల్‌కు నివాళి అర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ శ్యామ్యూల్ పార్టీలో తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడ వరకూ అంకిత భావంతో పని చేశార న్నారు. సమాజ మార్పు కోసం కృషి చేశాడని కొని యాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జొన్న లగడ్డ వెంకమరాజు మాట్లా డుతూ శామ్యూల్ మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ సిపిఎంలో ఉంటూ ఆయన గ్రామా భివృద్ధికి కృషి చేశార న్నారు. శామ్యూల్‌కు నివాళి అర్పించినవారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల.వెంకటేశ్వర్లు, ఎం .మోహన్‌రావు, గోగుల శ్రీనివాసులు, నాయకులు గండవరపు శేషయ్య, గోనె దయాకర్, తలారి నరసింహులు, తాళ్లూరు మాల్యాద్రి, పులిగండ్ల శ్రీరాములు, బోగేశ్వరరావు, నార్త్ రాజుపాలెం మాజీ సర్పంచి పాటూరు.రమేష్, విడవలూరు టిడిపి నాయకులు మాతూరు.శ్రీనివాసరెడ్డి, పంది శ్రీనివాసులు, కొడవలూరు టిడిపి ఎస్‌సిసెల్ నాయకులు తువ్వర. ప్రవీణ్‌కుమార్, డాక్టర్ బాబురావు ఉన్నారు.



బట్టేపాటి శ్యామ్యూల్ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా నాయకులు



బట్టేపాటి శ్యామ్యూల్ (ఫైల్)

జాకీర్ హుస్సేన్‌నగర్‌లో కుక్కల బెడద

సమస్యకు పరిష్కారం చూపాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : నగర నియోజకవర్గం పరిధి లోని 4వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ స్థానిక ప్రజలను వీధి కుక్కల బెడద నుండి కాపాడాలని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బిపి నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయా ప్రాంతాల్లో డివైఎఫఐ నగర కమిటీ సభ్యులు ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యలు గుర్తించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆ ప్రాంత ప్రజలు వీధికుక్కల సమస్య ఎక్కువగా ఉందని వాపోయారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ జాకీర్ హుస్సేన్ నగర్ మెయిన్ రోడ్ లో నిత్యం ప్రజలు విద్యార్థులు వాహనదారులు రాకపోకలు సాగిస్తూ ఉంటారని అలాంటి ప్రాంతంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని తెలిపారు.వెంటనే అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి జాక్సన్ నగర్ ప్రజలను మరియు నగర ప్రజలను కాపాడాలని కోరారు.



పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయరూ..

ప్రజాశక్తి గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని జానకంపేటలో ఊర్లోకి వెళ్లే రహదారి నుంచి ఎస్‌టి కాలనీకి వెళ్లే కాలనీకి సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా జెసిబితో పని చేస్తుండగా పైపులైన్లు దెబ్బతిన్నాచి. దీంతో కాలనీకి వెళ్లే పైపులైన్లు పగిలాయి. కాలనీకి సుమారుగా వారం రోజుల నుంచి నీరు అందక ఇబ్బందులు పడుతు న్నామని జానకంపేట గ్రామ కాలనీ వాసులు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై గ్రామ సర్పంచి, పంచాయతీ కార్యదర్శికి వివరించినా ప్రయోజనం లేదని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యలకు పరిష్కారం చూడాలని కాలనీవాసులు ఉంద్రాళ్ల వెంకటయ్య .చందులూరి వీరయ్య .దాసరి తిరుపాలు. జయంపు కవిత. ఉంద్రాళ్ళ నాగరత్తమ్మ, ఏకశిరి మాల్యాద్రి. పైప్ లైన్ బాగు చేయాలని కోరారు.



శోభాయమానంగా పెద్ద బజార్

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పెద్ద బజారులో పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు పాత విగ్రహాన్ని తొలగించి అదే స్థానంలో కొత్త కాంస్య విగ్రహాన్ని కందుకూరు నగర ఆర్యవైశ్యులు ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్యుల కోరిక మేరకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారు ఫ్లాష్ లైట్ ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం సాయంత్రం సమయంలో శోభా య మానంగా ఉంది. దీంతో పొట్టి శ్రీరాములు బజారు(పెద్ద బజారు)కు ఒక కొత్త కళ వచ్చింది. నగర ఆర్యవైశ్యులు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు గారికి ధన్యవాదాలు తెలిపారు.



క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కష్ణ చైతన్య విద్యా సంస్థల ఫౌండర్స్ అండ్ చైర్మన్స్ డాక్టర్ ఆర్‌వి కష్ణారెడ్డి, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో కష్ణ చైతన్య జూనియర్ కళాశాలల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ జరిగింది.మూడో రోజు క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆర్‌వి కష్ణారెడ్డి, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై హాజరయ్యారు. డైరెక్టర్ పర్వతరెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి లతో కలిసి క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు.ఈ క్రీడల్లో 3 వేలకు మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. కళాశాల డీన్‌లు రామాంజనేయులు రెడ్డి, సుధారాణి, రామ్ గోపాల్ రెడ్డి, రమేష్ ఉన్నారు.



కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :లెప్రసీ సోకిన వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండానిత్యం మందులు మింగుతూ తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల నివారణ సాధ్యమౌతుందని జిల్లా లెప్రసి ఎయిడ్స్ టిబి అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదరవల్లి పేర్కొన్నారు. మంగళవారం ఆయన అంగవైకల్య నివారణ కార్యక్రమంలో భాగంగా లెప్రసీ వచ్చిన వారికి ఆమంచర్లలోని లెప్రసీ కాలనీలో నిర్వహించిన డిపిఎమ్‌ఆర్ యాక్టివిటీస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు : జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకతీతంగా – జీవించే హక్కు, చదువుకునే హక్కు, భావవ్యక్తీకరణ హక్కు, బానిసత్వాన్ని ఎదిరించే హక్కులు పౌరులందరికీ ఉండాలని నగరంలోని డి.కె. బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినం సందర్భంగా జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ,ఇంటర్మీడియెట్ బోర్డు , జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు ఉద్బోధించారు. కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ కొండయ్య,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కరుణ కుమారి, ప్రసన్నఉన్నారు.

స్మార్ట్ బజార్ల ఏర్పాటుకు ప్రణాళికలు

ప్రజాశక్తి-నెల్లూరు :వీధి వ్యాపారుల సంక్షేమానికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్దేశాల మేరకు నగరంలో ప్రయోగాత్మకంగా “స్మార్ట్ స్ట్రీట్ బజార్” ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. టౌన్ వెండింగ్ కమిటీ చైర్మన్ అధ్యక్షునిగా కమిషనర్ ఆధ్వర్యంలో సభ్యులతో సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్, మెప్మా పి.డి రాధమ్మ, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ రామ్ మోహన్ రావు, టి.పి.అర్.ఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

జనసేన నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-నెల్లూరు : జనసేన నేత కొణిదెల నాగబాబుకు మంత్రి వర్గంలో చోటు లభించడం అభినందనీయమని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. నాగబాబుకు సరైన గౌరవం దక్కిందన్నారు. గురువారం టిడ్కో చైర్మన్ వేముల పాటి అజయ్ కుమార్ సూచన మేరకు నూనె మల్లికార్జున్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక గోమతి నగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూకష్టకాలంలో పార్టీని నడిపించిన నాయకుడు, క్రమ శిక్షణ గలిగిన కార్యకర్త నాగబాబు అని కొనియాడారు. జమీర్, కె వెంకటేశ్వర్లు, గునుకుల కిషోర్, శేఖరెడ్డి, శ్రీరామ్, సుజయ్ బాబు, నా గరత్నం యాదవ్, కష్ణా రెడ్డి, వై రవి,హరి రెడ్డి, ఆలియా భేగమ్, చప్పిడి శ్రీనివాస్, కాకు మురళి,నాగి శెట్టి మురళి, శ్రీకాంత్,యస్ కె సుల్తాన్ భాష, మహేష్ శర్మ, గుర్రం కిషోర్, మధు, జనసేన నాయకులు వీరమహిళలు పాల్గొన్నారు.

పలుచోట్ల ‘పొలం పిలుస్తోంది..!

ప్రజాశక్తి -కందుకూరు :మండలంలోని అనంతసాగరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగింది. రాము రైతులకు పలు సూచనలు చేశారు. పర్యవేక్షకులు షేక్. ఖాసిం, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.నాగరాజు పాల్గొన్నారు.

సైదాపురం :మండల పరిధిలోని తుమ్మల తలుపూరు. తురిమెర్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు వరిలో నీటి యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఎడిఎ శ్రీనివాసులు. మండల వ్యవసాయ అధికారి హైమావతి. గ్రామ సహాయ వ్యవసాయకులు రేవతి. రైతులు పాల్గొన్నారు



సైదాపురంలో..

తోటపల్లిగూడూరు :రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పొలంబడి కార్యక్రమాలను అమలు చేస్తోందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. మంగళవారం తోటపల్లి గూడూరు మండలం సౌత్‌ఆమలూరు, ముంగాల దొరువు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరిగాయి. ఎంఏఓ వివి శిరీష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఆత్మ డిపిడి శివన్నారాయణ పాల్గొన్నారు. సంచాలకులు ఎ రాజ్ కుమార్ ఉన్నాడు.

గుడ్లూరు రూరల్ :మండలంలోని చిమిడితిపాడు, పొట్లూరు , అమ్మవారిపాలెం, గుడ్లూరు-1 రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మంగళ వారం మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు పలు సూచనలు చేశారు.సర్పంచులు, నాయకులు, అధికారులు ఉన్నారు.

కొరుటూరు గ్రామస్తులు నిరసన



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కొరుటూరు పంచాయతీ సెక్రటరీ శివజ్యోతిపై గ్రామస్తులు అసహనం వ్యక్తపరిచారు. మంగళవారం కొరుటూరు సచివాలయం ఎదుట గ్రామస్తులు పంచాయతీ సెక్రటరీ తీరుపై విమర్శలు గుప్పిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తుమ్మల ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గతంలో గ్రామ శ్మశాన వాటికలో అనేక అసాంఘిక కార్యక్రమాలు జరిగేవని వాటిని నిర్మూలించేందుకు శ్మశాన వాటికకు దాతల సహాయంతో వేల రూపాయలు వెచ్చించి సుందరంగా తీర్చిదిద్దామన్నారు. శ్మశాన వాటికకు కాపలాగా రూ.7వేలు జీతం ఇచ్చి వాచ్‌మెన్ ఏర్పాటు చేసి మొక్కలు నాటి తాళం వేసి కాపాడుకుంటూ వస్తున్నామని తెలిపారు. అయితే నూతనంగా నియమితమైన సెక్రటరీ శివజ్యోతి తాళం వెయ్యొద్దు అని గ్రామస్తులతో వాదిస్తున్నారన్నారు. శ్మశాన వాటికకు తాళం వేయకపోతే అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతాయని గ్రామస్తులంతా కలిసి నిర్ణయం తీసుకున్నామని అయితే శ్మశాన వాటిక విషయమై సదరు సెక్రటరీ అత్యుత్సాహం చూపిస్తున్నారు. సదరు సెక్రటరీ జారీ చేసేందుకు గ్రామస్తుల వద్ద నగదు తీసుకుందని ఉప సర్పంచ్ ప్రసాద్ తెలిపారు.

శ్మశానంలో తహశీల్దారు పరిశీలన

ప్రజాశక్తి-దుత్తలూరు : మండల కేంద్రమైన మందలాయుడు పల్లి గ్రామంలో కొందరు ఆక్రమణదారులు శ్మశానాన్ని కబ్జా చేశారని జీవీఎల్ (గ్రీవెన్స్) డేలో వచ్చిన అర్జీని పరిశీలించి గ్రామంలోని శ్మశానాన్ని తహశీల్దార్ నాగరాజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

డ్రైనేజీ వ్యవస్థ పరిశీలన

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని బాలక్రిష్ణారెడ్డి నగర్, కొత్త శివాలయం పరిధిలో 108 కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో కమిషనర్ ఎం.శ్రావణ్‌కుమార్ పర్యటించి అక్కడ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించారు. అక్కడ ఉన్న ఇబ్బందులను ఆ ప్రాంత నాయకులతో, పురప్రజలతో స్వయంగా తెలుసుకొని వాటికి సంబంధించిన ఖచ్చా డ్రైనులు, వర్షాల వల్ల పూర్తిగా పాడైపోయిన రోడ్లను, వెంటనే గ్రావెల్‌తో రోడ్డు మరమ్మతులు వెంటనే జరిపించాలని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్‌ను ఆదేశించారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : మొక్కకు కావాల్సిన పోషకాలను అందించి మంచి దిగుబడులు పొందేందుకు భూమికి సేంద్రియ ఎరువుల అవసరం ఎంతైనా ఉందని సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ భూములను సారవంతంగా మార్చడంలో జీవన కాలంలో వర్మీ కంపోస్ట్ వినియోగం బాగా పెరిగిందన్నారు. కృత్రిమ ఎరువుల కారణంగా కోల్పోయిన భూసారాన్ని తిరిగి సారవంతం చేయడంలో వర్మీ కంపోస్ట్ కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. ఆసక్తి గలవారు డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి, విషయ నిపుణులు, పంటల ఉత్పత్తి విభాగం ఫోన్ 7981644675 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

బీద లక్ష్మానందాకు సేవా పురస్కారం



ప్రజాశక్తి-కావలి : కావలి డివిజన్‌లో గత 12 సంవత్సరాల నుండి సామాజిక సేవకుడిగా జాతీయ స్థాయిలో విశేష సేవలు అందిస్తున్న లైఫ్ ఇన్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు, ప్రముఖ రక్తదాన చైతన్యకర్త, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ – కావలి శాఖ సెక్ర కన్వీనర్, బిట్రగుంట గ్రామ సర్వేయర్‌గా పని చేస్తున్న బీద లక్ష్మానందాను అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకల్లో భాగంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, కాకినాడ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొద్దపాటి దాను చేతుల మీదుగా కాకినాడ పట్టణంలోని డీ కన్వెన్షన్ సెంటర్లో మంగళవారం ఆత్మీయ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఈ అవార్డును సంస్థలోని ప్రతి ఒక్క సభ్యులకు అంకితం ఇస్తున్నట్లు బీద లక్ష్మానంద తెలియజేశారు.

విద్యార్థులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ కానిస్టేబుల్ జె.ఆయోధ్య కుమార్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తుఫాన్ నగర్‌లో గల నిస్సహాయ సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు 15 వస్త్రాల ఎస్ఐ సుమన్ చేతుల మీదుగా నూతనవస్త్రాలు అందజేశారు. అలాగే జీవుల అనారోగ్య కారణంగా నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన తుఫాన్ నగర్ నివాసి షేక్.ఖాదర్ బాషాకు మందుల ఖర్చుల నిమిత్తం రూ.5వేలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ సుమన్, కానిస్టేబుల్ జె.ఆయోధ్య కుమార్, కానిస్టేబుల్ రాధాకృష్ణ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అభిజ్ఞాన్ పాఠశాలలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌వి ప్రజావైద్యశాల వైద్యులు, డాక్టర్ విజయ భాస్కర్, రాజమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ లలిత చేతుల మీదుగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి భాస్కర్ రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, ప్రధానోపాధ్యాయులు కె.నాగేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయుడు మహేంద్ర, ఇతర ఉపాధ్యాయులు లక్కు ప్రసాద్, మొలబంటి నాగేంద్ర, తోడేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం


ప్రజాశక్తి-కోవూరు : ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు తప్పనిసరిగా చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని జిల్లా న్యాయమూర్తి కె.వాణి అన్నారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఏపి మానవహక్కుల ఛైర్మన్ ఎం.సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్ కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై.మురళీకృష్ణ పలు సూచనలు చేశారు. కళాశాల, డిప్లొమా విద్యార్థులు ఉన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై శిక్షణ

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై మండలంలోని సర్పంచ్‌లకు, సచివాలయం సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 2030 నాటికి ప్రపంచ దేశాలు సాధించాల్సిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రాధాన్యతనిచ్చి, ప్రభుత్వాలు రూపొందించిన 9 థీమ్‌లను గ్రామ పంచాయతీలు సాధించడానికి గ్రామస్థాయి సిబ్బందికి, సర్పంచ్‌లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి, ఎండిఓ, మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, సర్పంచులు పాల్గొన్నారు.

భగ్గుమంటున్న నిత్యావసరాల ధరలు

- చిరు వ్యాపారస్తుల గగ్గోలు..



మాట్లాడుతున్న చిరువ్యాపారస్తుడు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధి లోని పవిత్ర పుణ్య క్షేత్రమైన అనుమ సముద్రంపేట గ్రామం లోని పలు హోటల్స్ యజమానులు, టిఫిన్ సెంటర్ నిర్వాహకులు వ్యాపారాలు లేక బిక్కచచ్చిపోతున్నారు. నిత్యావసర సరుకులైన నూనె, పెసరపప్పు, కందిపప్పు, బెల్లం, చింతపండు, కూరగాయల ధరలు తదితర వస్తువుల రేట్లు మండిపోతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారాలు చేయలేక విలవిల లాడి పోతున్నామని, ఓ పక్క దర్గాకు వచ్చే యాత్రికుల రాక మందగించడం, పెరిగిన రేట్లతో సరుకులు కొని హోటల్స్ నడిపలేకపోతున్నామని పలువురు వాపోయారు. కావున ఈ విషయాన్ని ఉన్నత అధికారులు గమనించి, నిత్యావసర ధరలను తగ్గించాలని, కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వివక్ష లేని సమాజానికి కృషి

ప్రజాశక్తి-కావలి : స్వేచ్ఛ, స్వతంత్రంగా బతకడం ప్రతి మనిషి జన్మహక్కు అని డి పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు. చిన్న అన్నారు. పట్టణంలోని ముసునూరు చంద్రబాబునగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా ఆకుల అనూరాధ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కోవూరు : 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహశీల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు. పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నేతాజీనగర్‌లో ఉన్న వైఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఓటుహక్కు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌ప్రసాద్, అధ్యాపకులున్నారు.

మంత్రి ఆనం చిత్రపటం బహూకరణ

ప్రజాశక్తి-సంగం : జెండాదిబ్బ గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు ఆనం అభిమాని సూరాయపాలెం పవన్‌కుమార్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి చిత్రపటాన్ని బహూకరించారు. కాకినాడకు చెందిన ట్రెండీ ఆర్టిస్టు ద్వారా 240 చెక్కలు, ఏడు కిలోమీటర్ల దారం 4500 డైనాల్ ఆనం రూపాన్ని చిత్రీకరించి నెల్లూరులోని ఆయన నివాసంలో బహూకరించారు. వెంకాయపాలెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, సిద్దిపురం టిడిపి నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

మెట్ట ప్రాంతాలకు నీరందిస్తాం..

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవెల్ కెనాల్‌ను పూర్తిచేసి మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలానికి సోమశిల జలాలు తీసుకొచ్చేందుకు దృఢ సంకల్పంతో పని చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం మండలంలోని పొంగూరు రిజర్వాయర్‌ను రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి మంత్రి ఆనం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2026 మార్చిలోగా ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవెల్ కెనాల్ మొదటి విడత పనులను పూర్తి చేసి పడమటి నాయుడు పల్లి, పొంగూరు, ఇసుకపల్లి, పెగళ్లపాడు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి సోమశిల జలాలను తరలించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా పనిచేసిన పాలకులు ఈ రిజర్వాయర్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు సోమశిల పర్యటన వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హైలెవెల్ కెనాల్ పనులకు నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించమని ఆదేశాలు ఇచ్చారని, ఈ సందర్భంగా రైతాంగం తరఫున ముఖ్యమంత్రి కి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 11 సంవత్సరాల తర్వాత తిరిగి రిజర్వాయర్ పనులు మొదలుపెట్టనుండడంతో ఈ ప్రాంత రైతాంగంలో ఆశలు చిగురిస్తున్నాయని, వారి కలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు. సోమశిల జలాశయం నుంచి ఐదు టీఎంసీల నీటిని పొంగూరు రిజర్వాయర్‌కు విడుదల చేయాలని రైతులు పదేపదే విజ్ఞప్తి చేశారని, వారి విజ్ఞప్తులన్నీ పరిష్కారమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. గతంలో 1680 కోట్లతో ఆనం సంజీవరెడ్డి సోమశిల హైలెవెల్ కెనాల్ ప్రాజెక్టు మంజూరు చేశారని, 60శాతం పనులు పూర్తయ్యాయని, కొంతమేర భూ సేకరణ కూడా జరిగిందన్నారు. సంక్రాంతి నుంచి పనులను పూర్తిస్థాయిలో మొదలు పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారని మంత్రి స్పష్టం చేశారు. పొంగూరులో 1300 ఎకరాల భూసేకరణలో చాలా వరకు పూర్తయిందని, 283 ఎకరాలు మాత్రమే భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. త్వరలో దక్షిణ భూములు, ఇతర భూ సమస్యలను పరిష్కరించి భూసేకరణ వేగవంతం చేస్తామన్నారు. అలాగే వెలిగొండ రెండవ టన్నెల్ కూడా పూర్తయితే ఉదయగిరి, ఆత్మకూరు పరిధిలోని సుమారు 44 వేల ఎకరాలకు సాగునీరు లభిస్తుందని, ఎస్ఎల్ఆర్ హై లెవెల్ కెనాల్, వెలుగొండ ప్రాజెక్టుల పూర్తయితే మెట్టప్రాంత ప్రజల తాగు, సాగునీటి కష్టాలు తొలగి ఈ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని మంత్రి ఆకాంక్షించారు. ఇది రైతు ప్రభుత్వమని, రైతులకు అన్నివిధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పునరుద్ఘాటించారు. తొలుత ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రి భూసేకరణ, నిధులు విడుదల పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ రాధాకృష్ణమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శీనానాయక్, ఇరిగేషన్ ఈఈలు శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వర్లు, డిఇ వెంకటేశ్వర్లు, రైతులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



పొంగూరు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : మంగళవారం డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉదయం 10గంటలకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కానం తాతిరెడ్డి, విశ్వోదయ ప్రధానోపాధ్యాయులు ద్వారకానాథ్ చౌదరి, ఉపాధ్యాయులు సి.హెచ్.బ్రహ్మయ్య, జి.కళ్యాణి, శ్రీనివాసులరెడ్డి, శ్రీవాణి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి-కోవూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద ప్రస్తుతం చేపడుతున్న మినీ గోకులాలు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి చేపట్టాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని రైతులకు సూచించారు. మండలంలోని పడుగుపాడు, తదితర ప్రాంతాల్లో నిర్మాణం చేపడుతున్న మినీ గోకులాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హైడెన్సి టీ మొక్కల ప్రాంగణాన్ని కూడా ఆమె పరిశీలించి ద్వామా ఎపిఒ సుబ్బారావుకు పలు సూచనలు చేశారు.



హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు

జనసేన నాయకుల హర్షం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మెగా బ్రదర్, జనసేన రాష్ట్ర నాయకులు కొణిదెల నాగబాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడంపై ఆత్మకూరు నియోజకవర్గ జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ నాటి ప్రజారాజ్యం నుండి నేటి జనసేన వరకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలకు, జనసైనికులకు అండగా నిలిచి, నీతి నిజాయితీతో అండదండగా వ్యవహరిస్తున్న కొణిదెల నాగబాబును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రిమండలిలో చోటు కల్పించడం ఎంతో ఆనందిచదగ్గ విషయమని పేర్కొన్నారు. అనంతరం బాణసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పేమల సురేంద్ర, గడ్డం వంశీకృష్ణ, లక్ష్మిశెట్టి మాధవ్, డబ్బుకొట్టు నాగరాజు, కొండా సాయి, జమ్మల శిరీష, జమ్మల పెంచలయ్య, దాడి భానుకిరణ్, పాటి రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొణిదల నాగబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించడం శుభ సూచికమని కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అలహరి సుధాకర్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి నాగబాబుకు మంత్రి పదవి రావడంతో జనసైనికులతో స్వీట్స్ పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. సమావేశంలో జనసేన నాయకులు పొబ్బా సాయి విఠల్, తిరుమలశెట్టి సుధీరు, సాదు శ్రీధర్, వెంకటేష్, మస్తాన్, వెంకట్ యాదవ్, గుడిపల్లి వెంకయ్య పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ



ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని దగదర్తి సచివాలయాన్ని జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.మోహన్ రావు, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అనంతరం రికార్డును పరిశీలించి సచివాలయం ద్వారా జరిగే పనుల గురించి ఆరా తీశారు. ముందుగా నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలో పాల్గొన్నారు.

రాజముద్రతో నూతన పాస్‌పుస్తకాలు : మంత్రి ఆనం



ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఆనం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గత ప్రభుత్వం తప్పుడు విధానాలతో రైతుల పాస్ పుస్తకాలపై ముద్రించిన జగన్మోహన్ రెడ్డి బొమ్మలను తొలగించి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో నూతన పాస్ పుస్తకాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం లోని నాగుల పాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించి రైతులకు పూర్తి హక్కులను కల్పించడమే రెవెన్యూ సదస్సు లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం వేలాది ఎకరాల భూ కుంభకోణాలకు పాల్పడి భూ రికార్డుల్లో పేర్లు మార్చి రైతుల హక్కుల ను హరించేందుకు ప్రజల ఆస్తులను దోచుకునేందుకే తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దుచేసి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని ప్రజల వద్దకే రెవెన్యూ యంత్రాంగం మొత్తం కదిలి వచ్చి రైతుల భూ సమస్యలను పారదర్శకంగా తీసుకుంటుందన్నారు. ఏదో అర్జీలు తీసుకోవడం కాకుండా ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు అధికారులు జవాబుదారీ తనంగా పనిచేస్తారని తెలిపారు. గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణానికి దాతల సహకారంతో నిర్మించిన వాటర్‌ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శీనానాయక్, ఆర్‌డిఒ పావని, తహశీల్దార్‌లు సుధీర్, అనిల్, నాయకులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరులో మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహిస్తుందని, ఇప్పటివరకు 153 రెవిన్యూ సదస్సులను జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని, సుమారు 500కు పైగా పలు సమస్యలను ఆన్లైన్లో నమోదు చేసినట్లు మంత్రి చెప్పారు. గ్రామాల్లోని రైతులందరూ ఈ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ప్రజల నుంచి మంత్రి పలు భూ సమస్యలపై అర్జీలను స్వీకరించి, సమస్యల పరిష్కారం పై రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీనా నాయక్ ఆత్మకూరు ఆర్డీవో పావని తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్రహ్మానంద రెడ్డి మండల అధ్యక్షులు జనార్దన్ నాయుడు, మందాడి శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ కోనంకి శ్రీనివాసులు నాయుడు మాజీ సర్పంచ్ ఏలూరు రామచంద్రయ్య నాయకులు ఏలూరు శివ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని పెళ్లకూరు కాలనీ గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నిర్మలా నంద బాబా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిర్వహిస్తున్న ఈ గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయా ప్రాంత రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 15 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, విఆర్ఒలు, రైతులు ఉన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : దగదర్తి పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ గ్రామసభను తహశీల్దార్ పి.కృష్ణయ్య మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం అర్జీల 34 వచ్చాయని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి జి.మోహన్ రావు, మండల ప్రజా పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు, మండల సర్వేయరు, విఆర్ఒలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : అప్పసముద్రం, దాసరపల్లి సచివాలయం పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు మంగళవారం 68 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సును పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతీ ప్రజలు గ్రామాలలో ప్రజలకు అవసరమైన ప్రతి సమస్యపై రెవెన్యూ సదస్సులో అర్జీలతో తెలుపుకోవచ్చన్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూముల్లో మార్పులు చేర్పులు అలాగే సరిహద్దులు సమస్యలు రీసర్వేలో పొరపాట్లు తదితర సమస్యలపై పంచాయతీ ప్రజల నుండి అపసముద్రం 64 అర్జీలు దాసరపల్లి నుండి నాలుగు అర్జీలు వచ్చాయని ముఖ్యంగా ఎక్కువమంది భూమి కావాలని భూ సమస్యలపై అర్జీలను స్వీకరించామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, కార్యదర్శి విఆర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని సింగపేట గ్రామంలో భూవివాద రహిత గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులు అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులను తహశీల్దార్ లక్ష్మి నారాయణ మంగళవారం గ్రామ సచివాలయం ఆవరణంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులూ బండి అమర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి పజల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామంలో ఎర్పాటు చేయడం ఆనందంగా వుందన్నారు. కార్యక్రమంలో మల్లూరు సురేష్, బి ప్రసాద్, పోసిన శ్రీహరి, అరగల రమణయ్య, మండల సర్వేయర్ అశోక్, ప్రభుదీప్, గ్రామ సర్వేయర్లు, పాల్గొన్నారు.

ఖాదర్‌బాషాకు అంతిమ వీడ్కోలు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఎస్‌కె ఖాదర్‌బాషా మృతదేహానికి నాయకులు పార్టీ జెండా కప్పి అంతిమవీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, ఎస్.కె. రెహనా బేగం, గండవరపు శేషయ్య, ఎస్‌కె.బాబు, గుంజి దయాకర్, గండ వరపు బుజ్జయ్య, జెవివి నాయకులు బ్రహ్మయ్య, తదితరులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సుబ్బారావు, చాన్‌బాషా, ఎస్‌కె.రషీద్, గండవరపు సీనయ్య, శ్రీరాములు, భోగేశ్వర రావు, పెంచల నర్సయ్య, అల్లాడి గోపాల్, యువి రమణయ్య, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, ఎస్.రాజశేఖర్, నరసింహా, మూలం ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



ఎర్రజెండా కప్పి అంతిమవీడ్కోలు పలుకుతున్న నేతలు



మృతదేహం వద్ద నేతలు

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతి అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని నెల్లూరు జిల్లా నెహ్రూ కేంద్రం యూత్ అధికారి ఎ.మహేందర్ రెడ్డి అన్నారు. జిల్లా నెహ్రూ యువకేంద్రం వారి సహకారంతో, స్రేడ్, హెడ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆత్మకూరు డివిజన్ లెవల్ స్పోర్ట్స్ కార్యక్రమాన్ని మంగళవారం ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించి వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ సిఇఒ ఎస్ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ గయాజ్ పాల్గొన్నారు. అనంతరం నెహ్రూ యువజన కేంద్రం ద్వారా ఆత్మకూరులోని యూత్ క్లబ్ సభ్యులకు బ్యాడ్మింటన్, నెట్ బాల్ కిట్, చెస్ కిట్లను అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ విసి పెంచలయ్య, ఎస్ఆర్‌జె డిగ్రీ కళాశాల పిడి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు, పిఇటి సురేష్ బాబు, ఎన్‌జిఒ సంస్థ ప్రతినిధులు వాగాల శ్రీహరి, వి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని శకునాలపల్లి, క్రిష్ణంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంలో వరి పంటను మండల వ్యవసాయ అధికారి ఆంజ నేయ నాయక్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని శకునాలపల్లి క్రిష్ణంపల్లి గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను ఆయన సందర్శించి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, గ్రామస్థాయి వ్యవసాయ ఉద్యాన సహాయకులు పాల్గొనారు.

ప్రజాశక్తి వరికుంటపాడు : మండలంలోని తోటల చెరువుపల్లి, జి.కొండారెడ్డిపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్, ఉద్యాన అధికారి జయశ్రీ పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : భాస్వరం ఎరువులను కేవలం దుక్కిలో మాత్రమే ఉపయోగించాలని కొడవలూరు అగ్రికల్చర్ ఆఫీసర్ సిహెచ్ఎస్ లక్ష్మి తెలిపారు. ఆమె మంగళవారం మండలంలోని కొత్త వంగళ్ళు, యాల్లయపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సిహెచ్.వంశీకృష్ణ, జి. ఉమా మహేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రైతులు తప్పనిసరిగా బీమా నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు డి సుజాత తెలియజేశారు. మండలంలోని పంచేడు, మినగల్లు గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'లో మంగళవారం ఆమె పాల్గొన్నారు. విఎఎ కె.సుజాత, పి.ఇందుప్రియ, ఎఇఒ ఎస్.ఇందు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండలం పరిధిలోని ఉలవపాళ్ళ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి పొలాలను సహాయ వ్యవసాయ సంచాలకులు కావలి ఐన నాగరాజు పరిశీలించారు. వారివెంట వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి, నందవరం రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రామమోహన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు మల్లిక, కృష్ణవేణి, ప్రవీణ్ పాల్గొన్నారు.

14న లోక్ అదాలత్

ప్రజాశక్తి-కావలి : డిసెంబరు 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి తెలియజేశారు. ఈ మెగా జాతీయ లోక్ ఆదాలత్‌లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలియజేశారు.